

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 16 నవంబర్ 2025 పేజీలు 8




# డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా పంపిణీ చేయాలి

**లాటరీ ద్వారా లబ్ధిదారులు ఎంపిక చేయాలి**
**ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలి**
**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**మేజర్ న్యూస్, నల్గొండ జిల్లా బ్యూరో:** పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై శనివారం ఆమె గృహనిర్మాణ శాఖ పీడి, ఆర్డీవోలు, తపసిల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో దాదాపుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయ్యాయని ,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా పంపిణీ చేయాలని అన్నారు .ఇందులో భాగంగా బుధవారం నాటికి లబ్ధిదారుల జాబితాలను రూపొందించాలని, లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నచోట శుక్రవారం లాటరీ ద్వారా ఎంపిక చేయాలని, ఎంపికైన లబ్ధిదారులకు. ఇండ్లను పంపిణీ చేసేందుకుగాను శనివారం నాటికి ప్రొసీడింగ్స్ సిద్ధంచేయాలని, సంబంధిత శాసన సభ్యుల సమ్మతితో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా మంత్రుల ద్వారా లబ్ధిదారులకి ఇండ్లను పంపిణీ చేసే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో ఎలా ంటి ఆరోపణలకు తావివ్వకుండా, జీవో లోని నియమ, నిబంధనల ప్రకారం ప్రక్రియ మొత్తంనిర్వహించాలని,ప్రత్యేకించిలాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం మొత్తం వీడియోగ్రఫీ చేయించాలని అన్నారు. గృహ నిర్మాణ శాఖ పీడీ తోపాటు, ఆర్డీవోలు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా మండలాలవారిగా పూర్తిఅయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,తయారు చేయాల్సిన ప్రొసీడింగ్స్, తదితర అంశాలపై మాట్లాడారు. కొన్ని

(మిగతా వార్త 2వ పేజీలో)

## డిండి ప్రాజెక్ట్, ఆర్అండ్ఆర్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**మేజర్ న్యూస్, నల్గొండ జిల్లా బ్యూరో:** డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్ట్, నక్కలగండి తండా ఆర్ అండ్ ఆర్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం పరిశీలించారు. గత నెల కురిసిన భారీ వర్షాల కారణంగా డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో వరదపరిస్థితిని ఆమె పరిశీలించారు. ముఖ్యంగా డిండిబ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపుగ్రామమైన నక్కలగంటి తాండ, అలాగే రిజర్వాయర్కట్టను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాటాడుతూ డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు 95 శాతం పూర్తయినందున తక్కిన 5శాతం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ సం దర్భంగా డిండి ప్రాజెక్టు దిగువ బాగాన ఉన్న రైతులు జిల్లా కలెక్టర్ ను కలిసి ఊట నీటి కారణంగా తమకు ఇబ్బంది కలుగుతున్నదని, తమకు కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, పర్యవేక్షక ఇంజనీర్ భద్రు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ , డి ఈ చక్రపాణి, పవన్, ఉన్నారు.

## యాదగిరిగుట్ట ఆలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు



**యాదగిరి కొండ మేజర్ న్యూస్:** ఏకాదశి పర్వదినం సందర్భంగా శనివారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో లక్ష్మీ నరసింహులకు లక్ష పుష్పార్చన ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ప్రధానాలయంలోని ముఖమండపంలో నయన మనోహరంగా అలంకరించిన ఉత్సవ మూర్తులకు వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ సహస్రనామలతో లక్ష పుష్పార్చన అత్యంత వైభవంగా చేపట్టారు.పాంచ రాత్ర ఆగమ శాస్త్రోక్తంగా లక్ష్మీ నరసింహుడికి వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు.లక్ష పుష్పార్చన విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు తెలియజేసారు.లక్ష పుష్పార్చనలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 54,94,232/-

## ప్రభుత్వ దవాఖానలో వికటించిన ఇంజెక్షన్

- 17 చిన్నారులకు అస్వస్థత
- నిలకడగా చిన్నారుల ఆరోగ్యం
- ఆసుపత్రిని సందర్శించిన జాయింట్ కలెక్టర్



**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్:** నాగార్జునసాగర్ ప్రభుత్వ దవాఖానలో ఇంజెక్షన్ వికటించి 17 మంది చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వివరాల్లోకి వెళితేప్రభుత్వ హాస్పిటల్లోని పిల్లల వార్డు విభాగంలో 17 మంది చిన్నారులు జ్వరం, వివిధ రకాల నొప్పులతో చికిత్స పొందుతున్నారు. రోజూ మాదిరిగానే శుక్రవారం రాత్రి వారికి ఆస్పత్రి స్టాఫ్ సిబ్బంది ఇంజెక్షన్ చేశారు. వేసిన ఇంజక్షన్ లు వికటించటంతోఅర గంట తర్వాత చిన్నారులకు విపరీతమైన చలి జ్వరం, వాంతులు, విరేచనాలు అయ్యాయి. దీంతో అప్రమత్తమైన డాక్టర్లు, సిబ్బంది వెంట వెంటనే ఈ 17 మంది చిన్నారులను



ఐసీయూకు తరలించి వైద్యం అందిస్తున్నారు. శనివారం ఉదయం నాటికి చిన్నారుల పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చిందని ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పేర్కొన్నారు.

**ఆసుపత్రిని సందర్శించిన జాయింట్ కలెక్టర్ నారాయణ అమిత్..**



నాగార్జునసాగర్లోని ప్రభుత్వ కమలానెవ్వరు ఏరియాఆసుపత్రిలో 17 మంది చిన్న పిల్లలకు వైద్యం వికటించి చికిత్స పొందుతున్న సందర్భంగా నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ నారాయణ అమిత్ శనివారం ఉదయం ఆసుపత్రిని సందర్శించారు. చిన్నారుల వార్డుకువెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి పై వారి తల్లిదండులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరిగిన ఘటనపై పూర్తిస్థాయి నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తానని అన్నారు. వీరి వెంట నల్లగొండ జిల్లా వైద్య అధికారి మత్రు నాయక్, పెద్దవూర రెవెన్యూ అధికారులు, నందికొండ మున్సిపాలిటీ సిబ్బంది వీరి వెంట ఉన్నారు.

# ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా 93 కేసులు పరిష్కారం

**రామన్నపేట, మేజర్ న్యూస్ :** రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 93 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, అదనపు ఇంఛార్జి ఎస్.శిరీష కోర్టు హాల్ లో ప్రత్యేక లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు, ప్రీ లిటికేషన్, భూ వివాద కేసులు 77, ఇతర పిట్టి కేసులు 16 పరిష్కరించుకున్నారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే రాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ అదాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. కోర్టు ప్రాంగణంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం లు కలిసి పోలీస్ సిబ్బంది సమక్షంలో వివిధ రకాల కేసులు నిమిత్తం కోర్టు కి వచ్చిన వారికి లీగల్ సర్వీసెస్ ద్వారా కేసులు పరిష్కరించుకునే మార్గాలు, సూచనలు అందజేశారు.



అనంతం వారికి లోక్ అదాలత్, లీగల్ సర్వీసెస్ కి సంబందించిన బ్రోచర్ లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్పన్న ఏకాదశి సందర్భంగా హరిహరులకు ప్రత్యేక పూజలు



**చింతపల్లి మేజర్ న్యూస్:** కార్తీక పౌర్ణమి తర్వాత వచ్చే కృష్ణపక్ష ఏకాదశిని ఉత్పన్న ఏకాదశి అని అంటారు. శ్రీ మహావిష్ణువు యొక్క శక్తి స్వరూపములను తెలిపే ఏకాదశిలలో ఇది చాలా ప్రత్యేకమైనదని పూజారి మొకరాల. శ్రీకాంత్ శర్మ, పాండియన్ పంతులు తెలిపారు. కార్తీక సోమవారం సందర్భంగా మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని కొండపైన వెంకటేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కొంతమంది భక్తులు ఆవులకు అరటి పండ్లు తినిపించారు. గోడకొండ్ల గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో కార్తీక మాసం ఏకాదశి సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా వింజమూరు సాగర్ హైవేపై ఉన్న శ్రీ కలియుగ హరి హర క్షేత్రంలో కార్తీక మాసం సందర్భంగా వెంకటేశ్వర స్వామికి, శివయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతపల్లి సాయి సన్నిధి, చింతపెల్లి గ్రామంలో ఉన్న రాజరాజస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.మాల్ సాగర్ హైవేపై ఉన్న గోడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉదయము అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అయ్యప్ప నామస్మరణతో శబరి కొండ మణికంఠ స్వామి దేవాలయం పరిసరాలు మోగిపోయినాయి.

## స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** మండల పరిధి కుంట్ల గూడెం గ్రామంలో సిపిఐఎం జిల్లా కమిటీ పిలుపుమేరకు గ్రామీణ స్థానిక సర్వే సిపిఐఎం నాయకులు నిర్వహించారు. ఈ సర్వేలో సిపిఐఎం మండల కమిటీ కార్యదర్శి గంగాదేవి సైదులు గ్రామంలో పర్యటించి స్థానిక సమస్యలను గుర్తించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వాపోయారు. రైతు రుణమాఫీ, వితంతువులకు, వికలాంగులకు, పింఛను పెంచుదతామని పెంచలేదని అన్నారు. వలిగొండ రోడ్డు కుంట్ల గూడెం గ్రామం నుంచి సింగరాయ చెరువు మందోళ్లగూడెం తూర్పు గూడెం చౌటుప్పల్ రోడ్డు వరకు బీటీ రోడ్డు గుంతల మయంగా మారిందని తక్షణమే పూర్తి చేయాలని కోరారు.కార్యక్రమంలో షావుకారి రాజు, కంచర్ల రాజు, గంగాదేవి లింగస్వామి, ఎడ్ల కనకయ్య, కంచర్ల శంకర్, రాజు దినేష్ స్వామి పాల్గొన్నారు.

## యువత ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలి



**రామన్నపేట,మేజర్ న్యూస్:**యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. శనివారం అక్కెనపల్లి నాగేష్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రితిక క్లినిక్,మెడికల్ హాల్ అండ్ డయాగ్నస్టిక్ సెంటర్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్య సేవలో 20 సంవత్సరాలు అనుభవం కలిగిన డా.అరుణా దేవితో వైద్య సేవలు నిర్వహిస్తున్నామని మండల ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని క్లినిక్ నిర్వహకులు అక్కనపెల్లి నాగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, గోదాసు పృథ్వి రాజ్,జెల్ల వెంకటేష్,రామిని రమేష్, వనం చంద్రశేఖర్,బండ దామోదర్ రెడ్డి,బొడ్డు సురేందర్ రావు,కోట సుధాకర్,ఎండి అక్రమ్, నక్క యాదయ్య, చలమల్ల లింగారెడ్డి,పల్లపు రాములు, బొంత మల్లేష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ పునఃప్రారంభం



**ఆలేరు, మేజర్ న్యూస్ :** ఆలేరు పట్టణంలో టెక్నికల్ ఇబ్బందుల కారణంగా గతంలో నిలిచిపోయిన మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ మళ్లీ ప్రారంభమైంది.ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు పట్టాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న చేతుల మీదుగా అందజేశారు.కార్యక్రమానికి ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఏజాస్ నాయకత్వం వహించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రతి అర్హుడికి ఇల్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి ఉంది.టెక్నికల్ కారణాల వల్ల ప్రాసెస్ తాత్కాలికంగా నిలిచిపోయినా,సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు పట్టాలను అందించడం మాకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను కూడా ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్,ఎమ్ఎస్. విజయ్‌కుమార్,7వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ గంధమల అశోక్,కాసుల భాస్కర్,అనిత,సుక్క రామస్వామి,జెట్టసిద్దులు,మొరిగాడి సాయిరాం,ఎండి.షబ్బీర్, మురళి హాజరయ్యారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా పంపిణీ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్లకు ఇదివరకే ప్రభుత్వం చెల్లింపులు చేయడం జరిగిందని, లబ్ధిదారులకు కేటాయించిన తర్వాత తక్కిన బ్యాలెన్స్ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలోపే నేరుగా జమ చేయడం జరుగుతుందని, ఈవిషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలని ఆమె గృహ నిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్ ను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరిని భాగస్వామ్యంచేయాలని ఆమె ఆదేశించారు.రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, తహసిల్దార్లు, తదితరులు మాట్లాడారు.

## పత్తి రైతు ఆత్మహత్య



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** పత్తి సాగు కోసం చేసిన అప్పులు తీర్చే మార్గంలేక రైతుఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతోఅతని కుటుంబంరోడ్డున పడింది. వివరాల్లోకి వెళితే చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చెందిన మందడి సుఖేందర్ రెడ్డి బతుకుదెరువు కోసం కొన్నాళ్ల క్రితం నార్కట్ పల్లికివచ్చాడు. ప్రస్తుతం ఓ ప్రథమ చికిత్స కేంద్రంలో పని చేస్తూ జీవితం కొనసాగించాడు. కానీ అకాల వర్షంతో పంట మొత్తం నష్టం పోవడంతో, దీంతో వరస రెండేళ్లుగా పత్తి పంట సాగు కోసం తెచ్చిన అప్పులు తీర్చే మార్గం లేక క్రిమిసంహారక మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. అతడికి భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు.

## నాగులకుంటను సుందరీకరణ చేయాలి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డులో ని నాగులకుంటను సుందరికరణ చేయాలని సిపి(ఐ)ఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండి పాష అన్నారు.శనివారం పట్టణ కేంద్రంలోని నాగులకుంటను సిపిఐఎం పుర కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండి పాష, పుర కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ లు మాట్లాడుతూ గత పురపాలిక కమిటీ ఆధ్వర్యంలో నాగులకుంటను సుందరీకరణ చేస్తామని, సగం మేరకు చేసి వదిలివేశారు. నాగులకుంట మొత్తం చెత్తతో నుండి దుర్గంధాన్ని వెదజల్లుతుందని, తక్షణమే అధికారులు స్పందించి మురుగు నీరుని తొలగించాలని తెలిపారు. చుట్టూ పచ్చని చెట్ల పెంచి ఉద్యానవనంగా ఏర్పాటు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బండారు నరసింహ, బత్తుల దాసు, రాజు, శ్రీను కాలనీవాసులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి దేవాలయంలో సహస్రనామ ఫలపుష్పార్చన



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శ్రీ ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో బహుళ ఏకాదశి సందర్భంగా 37 వ సహస్రనామ ఫలపుష్పార్చన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలోఆలయ ఈవో ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, సాంబయ్య,యరగాని వీరస్వామి, సురభి సైదులు,ప్రదీప్ కుమార్, పర్వతాలు,ప్రేమ్ కుమార్, నరేందర్, మహేష్ కుమార్, అంకతినాగేంద్రరావు శివజ్యోతి, బిట్టు గౌతమ్, సత్య శ్రీ,ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్, వై రమేష్, వై ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

# కొంపల్లిలో రైతులకు అవగాహన సదస్సు



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కొంపెల్లి గ్రామం రైతు వేదికలో శనివారం రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై, పత్తి అమ్ముకొనుటకు కపాస్ కిసాన్ యాప్ పై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పతంజలి మేనేజర్ ప్రసాద్ ఆయిల్ ఫామ్ సాగుపై మాట్లాడుతూ ఎకరానికి 57 మొక్కలను నాటుకోవచ్చని పత్తి, వరి పంటల కంటే అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.దీనికి మార్కెట్ సమస్య ఉండకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో బై బ్యాక్ అగ్రిమెంట్ కూడా ఉంటుందన్నారు. ఆయిల్ పామ్ ద్వారా ఇప్పటికి వరకు రైతులు చెప్పిన ప్రకారం ఎకరానికి సుమారు 1 లక్ష నుండి 1 లక్షా 50 వేల వరకు నికర ఆదాయం వస్తుంది అని తెలిపారు. కార్యక్రమంలో కొంపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి పాలకూరీ యాదగిరి గౌడ్ ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ , కొంపల్లి రామలింగేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజయందర్ రెడ్డి,పిఏసిఎస్ మానిటరింగ్ ఆఫీసర్ టి. రేణుక, పాక్స్ సిఈఓ రావు మల్లారెడ్డి, పాలకూరి సుఖేందర్ గౌడ్ , నన్నూరి అశోక్ రెడ్డి, డైరెక్టర్ ఎం యాదయ్య , వ్యవసాయ విస్తరణ అధికారి పాలకూరి యాదగిరి గౌడ్,ఆయిల్ పామ్ ఆయిల్ ఫీల్డ్ అసిస్టెంట్ పి.స్వామి రైతులు మక్కెన అప్పారావు, దాం యాదయ్య, వీరమల్ల భాస్కర్ ,వెంకట్ రాములు జాల వెంకటేశం, యాదగిరి రెడ్డి ఆళ్ల రాజు కోటేశ్వం రావు మల్లారెడ్డి, క్లస్టర్ పరిధిలోని గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పిల్లలమర్రి ఆలయంలో లక్ష బిల్వార్చన



**సూర్యాపేట రూరల్, మేజర్న్యూస్:** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో నెలకొని ఉన్న చారిత్రాత్మక శివా లయాలైన ఎరకేశ్వరస్వామి,నామేశ్వర స్వామి దేవాలయాల్లో కార్తీ క మాసోత్సవాల్లో భాగంగా శనివారం లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతోనిర్వహించారు. ముందు గా పంచామృతలతో స్వామి వారికి రుద్రాభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు చేసిన తర్వాత వంశపారంపర్య అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ, సాయి శర్మలు భక్తులకు తీరిక ప్రసా దాలు అందజేశారు. ఈసందర్భంగాశివఅయ్యప్ప ఆంజనేయస్వామి దీక్షస్వాములు భజనలు చేశారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లమంజూరు పత్రాలు అందజేత



**కనగల్, మేజర్ న్యూస్.** మండలంలోని చాలకంటి గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రెసిడెంట్ కాపీలను అర్హులకు శనివారం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినీ ఆటోగ్రాఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను మాజీ సర్పంచ్ బోగారి రాంబాబు గ్రామపంచాయతీ సెక్రెటరీ క్రాంతి గారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరకాల కోరికను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లను మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్లపాటి మోహన్ రెడ్డి, బైరు నాగయ్య, యాదగిరి, ప్రభుదాసు, మధు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల పార్టీ సంబరాలు



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:**గరిడేపల్లి ప్రధాన కేంద్రంలో బీహార్లో ఎన్డీయే విజయం పట్ల మండల బిజెపి నాయకులు బాణా సంచాకాల్చి సంబురాలు చేసుకున్నారు. ఏకంగా 202 స్థానాల్లో గెలిచి మహాకూటమిని చిత్తు చేసిందన్నారు. గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి జెండా ఎగరవేయటం ఖాయమన్నారు ఈ కార్యకమంలో జిల్లా నాయకుడు ,చిత్తలూరి సోమయ్య, జెనిగల శ్రీనివాస్ గౌడ్, ఎడవల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మేకపోతుల వీరప్రసాద్ గౌడ్, నర్సింగ్ నాగ సైదులు, కుక్కడపూ లక్ష్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి కాంపాటి రాజు, మన్నెం మట్టారెడ్డి, మొదల గంగాధర్, బసలోజు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



**నడిగూడెం, మేజర్ న్యూస్ :** నిబంధనలను అతిక్రమించి ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకొని, వాహనాలను సీజ్ చేస్తామని యస్ఐ జి అజయ్ కుమార్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఎరైవ్-ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం నడిగూడెం మండల కేంద్రంలో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై ఆటో డ్రైవర్లకు, ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యస్ఐమాట్లాడుతూ నిబంధనలమేరకు ప్రయాణికులను ఎక్కించుకొని సురక్షితమైన ప్రయాణం చేయాలని, నిబంధనలు అతిక్రమించి పరిమతి దాటి ప్రయాణికులను ఎక్కించుకోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాంటి ప్రమాదాలకు ఆటో డ్రైవర్లే బాధ్యత వహించాలని కోరారు. అనంతరం ఎరైవ్-ఎలైవ్ కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు,ప్రయాణికులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ ని అప్పగించిన పోలీసులు



**మద్రిగూడ ,మేజర్ న్యూస్:** మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పగిళ్ల నరసింహ గ్రామంలో చరవాణి పోగొట్టుకున్నాడు. పోలేపల్లి రాంనగర్ కు చెందిన గండికోట ప్రభాకర్ పని నిమిత్తం రాంరెడ్డిపల్లి గ్రామంమీదుగా వెళుతున్న క్రమంలో చరవాణి అతనికి దొరికింది. మానవ దృక్పథంతో స్పందించిన ప్రభాకర్ మద్రిగూడ పోలీస్ స్టేషన్ లో అందజేశారు. అనంతరం స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డి పగిళ్ల నర్సింహకు సెల్ఫోన్ అందజేసి ఈ సందర్భంగా ప్రభాకర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవి, యాదయ్య, రైటర్ వాహిద్ ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదు

**మునుగోడు, మేజర్ న్యూస్:**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ హెచ్చరించారు.శనివారం మండలంలోని సింగారం గ్రామంలో ఎఫ్పీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఫిర్యాదులు,ఆరోపణలకు తావు లేకుండా పిపిసిలను సక్రమంగా నిర్వహించాలని సెంటర్ ఇంచార్జులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేసిన వడ్ల శుద్ధి యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా నాణ్యత ఉన్న ధాన్యం మిల్లుకు పంపే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ప్యాడీ క్లీనర్స్ ను వాడటంలో నిర్లక్ష్యంగా ఉంటే ధాన్యం శుద్ధి లేక మిల్లులో దిగుమతి కావడంలో సమస్య ఉత్పన్నం అవుతుందని వివరించారు.

## నేటి మేటి రచయిత డా. బెల్లంకొండ శ్రీరామ్



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:** అద్భుతమైన కవితలు , కథలు , అభ్యుదయ వాదాన్ని వివరించే నాటికలు , కుటుంబ వైవిధ్యాన్ని విధానపరంగా వివరించి వికసింపజేసే నవలలు ,తన కలంతో , గళంతో , నటనతో ప్రజాచైతన్య రథంగా ముందుకు పోతూ ఎన్నో ప్రచురణలు ఆవిష్కరించి , ఎన్నెన్నో అవార్డులను కైవసం చేసుకుంటూ తన రచనల ద్వారా సమాజానికి మేలు కొల్పుతూ సాహితీ వేత్తగా గుర్తింపు తెచ్చుకున్న రచయిత డా.బెల్లంకొండ శ్రీరామ్.పెన్ పహాడ్ మండలం,గాజుల మల్కాపురం గ్రామానికి చెందిన డా " బెల్లంకొండ శ్రీ రా ములు తనచిన్నతనంలో ఆరవ తరగతినుండే స్టేజీ ఆర్టిస్టుగా అవార్డ్ లు అందు కుంటూ కళాకారునిగా , రేడియో ఆర్టిస్ట్ గా ,గాయకునిగా , ప్రజా ప్రతినిధిగా అవార్డ్ ల పంట పండించడం ఆయనకే సొంతం ,చిన్నతనం నుండే సామాజిక స్పృహలో ముందుంటూ ,కుటుంబపరంగాఆర్థికంగా లేకపోయినా ఎన్నో సామా జిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తండ్రి అనారోగ్యంతో మంచానికే పరి మితం అయినా అయిదుగురు తోబుట్టువుల బాధ్యతలు మోస్తూ ఇంటివద్దనుండే చదువును సాగిస్తూ చిన్న చిన్న వ్యాపారంతో , వ్యవసాయంతో కుటుం బాన్ని పోషించుకుంటూ ,పట్టువదలని విక్రమార్కునిగా తన రచనలకు పదును పెడుతూ , ప్రభుత్వ కార్యక్రమాలలో పాలు పంచుకుంటూ జిల్లా రాష్ట్ర స్థాయిల్లో ఎన్నో అవార్డులుసొంతం చేసుకున్నారు.ఇప్పటికే పాతిక నవలలు , కవితా సంపుటిలు , కథలు ప్రచురించి సీనియర్ సాహితీవేత్తలతో ప్రశంసలు అందుకుంటున్నారు.

## ఘనంగా ఆచార్య వినోబాభావే వర్ధంతి



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదానోద్యమానికి నాంది పలికిన ఆచార్య వినోబాభావే 42వ వర్ధంతిని శనివారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టూరిజం పార్కులో ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యడ నరసింహ,ఏలే బిక్షపతి , వేషాల మురళి, చింతకింది రమేష్, కర్నాటి పురుషోత్తం, భారత భాస్కర్ ,ఏలే మాణిక్యం, కొండ నరహరి, పోటబత్తిని శేఖర్ తదితరులు ఉన్నారు.

## వనభోజనాలను విజయవంతం చేయాలి



**హుజూర్నగర్ టౌన్, మేజర్ న్యూస్:**హుజూర్నగర్ పట్టణపద్మశాలి సంఘం ఆధ్వ ర్యంలో ఆదివారం నాడు జరుగు కార్తీక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమానికి పద్మశాలి కుల బాంధవులందరూ విచ్చేసి విజయవంతం చేయాలని పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంజి శివ, కోశాధికారి నామని చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు కలకుంట్ల సైదులు, స%శీ%గిశెట్టి వెంకటేశ్వర్లు, గుర్రం శ్రీనివాస్,దీకొండ వెంకటేశ్వర్లు, కొండా రాజేంద్రప్రసాద్ ప్రచార కార్యదర్శి పిండిప్రోలు కోటేశ్వరరావు, మునిసి రామయ్య పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుతో తక్కువ పెట్టుబడి..ఎక్కువ లాభం



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**గుర్రంపోడ్ మండలంలో శనివారంరోజున పతంజలి కంపెనీ వారు ఉద్యాన శాఖ,పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈ సమావేశంలో పతంజలి ఆఫీసర్ ప్రకాష్ మాట్లాడుతూ "వరి , ప్రత్తి కంటే తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను పొందే పంట పామ్ ఆయిల్ అని తెలిపారు. ఎటువంటి దళారులు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పతంజలి కంపెనీ వారు మీ గెలలను తీసుకుంటారని తెలిపారు. ఆయిల్ పామ్ ధర ప్రతి సంవత్సరం పెరుగుతూ వస్తుందని ఎనిమిది వేల నుండి ప్రారంభమై ఇరవై వేల వరకు వెళ్లిందని తెలిపారు. ఆయిల్ పామ్ కి ప్రపంచ వ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉంది అని, ఇంకో 10 సంవత్సరాలలో టన్ను పామ్ ఆయిల్ గెలల ధర రూ. 40,000 వరకు వెళ్తుందని, కేవలం ఈ ఒక్క పంటకే భవిష్యత్ బాగా ఉంది అని, రైతులుఇప్పటికైనా మేల్కొని ఆయిల్ పామ్‌ని నాటుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు భారీ ప్రోత్సాహకాలను అందిస్తోంద న్నారు. మొక్కల కొనుగోలుపై కూడా ప్రభుత్వం సబ్సిడీ ద్వారా మొక్కకి 20 రూపాయలు కడితే సరిపోతుంది. ప్రతి ఎకరానికి రూ. 4200 నిర్వహణ ఖర్చు ను కూడా అందిస్తోందని" ఆయన తెలిపారు.హాలియా ఏడిఏ సరిత మాట్లా డుతూ . రైతులు ఆయిల్ పామ్ పంటను పండించడం ద్వారా ఒక ఎకరం నుండి లక్ష నుండి లక్ష యాభైవేల రూపాయల వరకు నికర ఆదాయం పొందవ చ్చని తెలిపారు.ఏవో మాధవ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ వేసిన మొదటి మూడు సంవత్సరాల వరకు అంతర పంటగా ప్రత్తి, వేరుశనగ, మిర్చి మరియు ఇతర కూరగాయ పంటలు పండించవచ్చని తెలిపారు.ఎస్ఆర్ శివ కుమార్ మాట్లాడుతూ, ఒక ఎకరం పండించే నీరుతో మూడు ఎకరాల వరకు ఆయిల్ పామ్ పంటను పండించచవచ్చని తెలిపారు పీఏసీఎస్ ఛైర్మన్ యాదవరెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ కొత్తలూరు గ్రామం, అనుముల మండలం లో ప్రారంభం కాబోతుందని, ప్రస్తుతం సీసీ సెంటర్ గుర్రంపోడ్ లో ప్రారంభం అయ్యిందని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఏడిఏ సరిత, ఏఓమాధవ రెడ్డి,పీఏసీఎస్ ఛైర్మన్ యాదవ రెడ్డి,డైరెక్టర్స్,నాయకులు తగుళ్ల సర్వయ్య, నాగులవాంఛ తిరుపతి రావు, మేడి వెంకన్న, కొత్త నాగరాజు, భైం వోణి నగేష్,పోలేపల్లి నగేష్,నిమ్మల కొండల్ రెడ్డి, సెక్రటరీలు, హెచ్ఈఓలు, ఏఈఓ లు పతంజలి ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ 30మంది రైతులు పాల్గొన్నారు.

## బీబీనగర్‌లో పడకేసిన పారిశుధ్యం

### కాలనీల వైపు కన్నెత్తి చూడని అధికారులు
### చెత్త కంపుతో అవస్థలు పడుతున్న ప్రజలు





**బీబీనగర్,మేజర్,న్యూస్:** మేజర్ గ్రామపంచాయతీ గా చెప్పుకునే బీబీనగర్ పట్టణ కేంద్రంలో సరైన గ్రామపంచాయతీ నిర్వహణ లేక ఎక్కడి చెత్త అక్కడే పడకేసింది.ఎటు చూసినా చెత్తా చెదారంతో కాలనీలు కంపుకొడుతున్నాయి. చెత్త సేకరణ వాహనాలు సక్రమంగా రాకపోవడం, చెత్త కుండీలను ఏర్పాటు చేయకపోవడం వలన ప్రజలు వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వెయ్యడంతో రోజురోజుకు చెత్త పేరుకుపోయి అధ్వానంగా తయారైంది. అంతేకాదు పందులు కుక్కలు చెత్తకుప్పలమీద స్వైర విహారం చేస్తున్నాయి.దీంతో దోమలు పెరిగి ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని వాపోతున్నారు.గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామాలను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో ప్రత్యేకాధికారు లు నామమాత్రంగా పని చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 20 నెలలు అవుతున్నప్పటికీ గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు కనిపిస్తుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్యం సమస్యను పరిష్కరించాలని, పల్లెప్రగతి పనుల ద్వారా పనులు చేపట్టి గ్రామాలను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**పట్టణ కేంద్రంలోని హనుమాన్ వాడ కు చెందిన ములకల ఎల్లమ్మ మృతి చెందింది. విషయం తెలిసిన వెంటనే హన్మాన్ వాడ బిజెపి కమిటీ మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి దీన్ దయాల్ జి ఫౌండేషన్ తరపున 7000 రూపాయలు ఆర్థిక సాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి వేడి కోటేష్ నరాల మహేష్ తోటకూర శివ గౌటి రాజేష్ కంచనపల్లి కుమార్ వేముల శంకర్ తోటకూర మల్లేష్ పబ్బసాయి బెజ్జబోయిన నరసింహ ఇట్టబోయిన గణేష్ రాగుల సందీప్ గౌలికర్ సాగర్ రాగుల వెంకటేశ్ కౌశిక్ ఎర్ర అయోధ్య వేణు యాట వెంకటేష్ కుక్కదువ్వ శేఖర్ నరాల మల్లేష్ కీర్తి సుజన్ ,కొల్లిపాక బాలరాజ్ పత్తి వినోద్ అన్న బోద స్వామి కుశంగల రవి మేడబోయిన సాయి కొలిపాక మహేష్ ఇండ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తేమ శాతం కలిగిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**నూతనకల్, మేజర్ న్యూస్:** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం కలిగిన,ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి మల్లారెడ్డి నిర్వాహకులకు సూచించారు.శనివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఎర్రపహాడ్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంద ర్శించి తేమశాతాన్ని పరిశీలించారు.17 శాతం లోపు తేమ ఉండేలా ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకట్ రెడ్డి, ఎఫ్ పి సి సీఈవో శైలజ, ఐకెపి నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజగోపురం కలశాల ప్రతిష్ఠ



**మునగాల,మేజర్ న్యూస్:** మునగాల మండలం పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శనివారం రాజగోపురం, కలశాల, ప్రతిష్ఠ ఘనంగా టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ వంగవీటి రామారావు ప్రారంభించాచి ప్రత్యేక పూజ లు నిర్వహించారు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్ర మంలో మునగాల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కోదా డ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, పాల్గొన్నారు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కాలే సామెలు, ఓరుగంటి రవి , గన్నా నరసింహ రావు, దేవాలయ ఛైర్మన్ పోలిశెట్టి శ్రీనివాసరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, నాగుల్ పాషా, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



**గుండాల, మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు. గుండాల మండలంలో అంబాల గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 152 పశువులకు టీకాలు వేయడం జరిగింది అని తెలిపారు కార్యక్రమంలో పాల సెంటర్ ఛైర్మన్ లోడే వెంకటే శ్వర్లు గోపాలమిత్రలు గోవింద్ కిష్టయ్య , శ్రీను నరేష్‌రైతులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ పాలకమండలి సభ్యుడికి కోదాడలో ఘన స్వాగతం



కోదాడ, మేజర్ న్యూస్: విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం పాలకమండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళికోట హరికృష్ణ శని వారం కోదాడకు వచ్చిన సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తాళికోట హరికృష్ణ మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని నాయకులు, కార్యకర్తలు కష్టపడి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ముత్తినేని సైదేశ్వర రావు, ఓరుగంటి ప్రభాకర్ లు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.? ఈ కార్యక్రమంలో గురవయ్య, నరసయ్య, కృష్ణకాంత్, శ్రీనివాస్, వివేకానంద, శ్రీ వాస్తవ, గోపి, అశోక్ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపిడీవో



**నూతనకల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెదనెమిల, ఎర్రపహాడ్ గ్రామా లలోని జిల్లా పరిషత్ హైస్కూల్,మండల ప్రాథమిక పాఠశాలలలోని విద్యార్థుల కు,అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సునీత శనివారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని,ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ను తప్పక పాటించాలని సూచిం చారు.నిల్వ ఉన్న సన్న బియ్యం ను తనిఖీ చేశారు.అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు.అనంతరం దిర్శనపల్లి గ్రామపంచాయ తీలో కొత్తగా నిర్మిస్తున్న ఏ డబ్ల్యు డబ్ల్యు సెంటర్ ను పరిశీలించారు.ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శులు సత్యవతి,వినోద, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలోని హనుమాన్ వాడ ఏడవ వార్డు లో బిజెపి పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు యాట వెంకటేష్ ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి కోటేష్, గౌటి రాజేష్, వేముల శంకర్, నరాల మహేష్, కానుకుర్తి నవీన్, ఎర్ర అయోధ్య, నిమ్మకాయల వేణు, గోపి, బోడ స్వామి, సృజన, కొలిపాక బాలు, కాలనీ వాసులపాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్: పట్టణం లో అర్బన్ కాలనికి 1వ వార్డుకు చెందిన బాషపల్లి ఆగమయ చారి గత అనారోగ్యంతో శనివారం మృతి చెందా డుమాజీ కౌన్సిలర్ జిల్లా గ్రంథాలయం డైరెక్టర్ పోలిశెట్టి అనిల్ కుమార్ మృత్యు దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు మృతుని కుటుంబ సభ్యులకు పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా 5000/-రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో నర్సింహా చారి. నరేష్.అభినేయ రమేష్ బాలు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత తెలంగాణే లక్ష్యం

**మునగాల మేజర్ న్యూస్ :**స్థానిక మునగాల మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం లో శనివారం పాల్గొన్న డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి, రాష్ట్రాన్ని బాల్య వివాహ రహిత రాష్ట్రంగా మార్చడం మనందరి బాధ్యత అని అన్నారు,బాల్య వివాహాలు ఒక సామాజిక రుగ్మత,చిన్న వయసులోనే పెళ్లి చేయడం వల్ల బాలికలు వారి చిన్నతనాన్ని, చదువును కోల్పోతున్నారు, శారీరకంగా, మానసికంగా ఎదుగుదల సరిగ్గా లేకపోవడంతో, తల్లులుగా మారినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. చుట్టుపక్కల ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే చిల్డ్రన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కీ కాని, 100 నెంబర్ కీ కానీ ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరని అన్నారు,ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ కె.రమేష్



దీన్‌దయాళ్, పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ బి.సైదులు గౌడ్, ఉపాధ్యాయులు రామకృష్ణ , వాణిశ్రీ,,సుస్మిత ,గాయత్రి పాల్గొన్నారు.

## ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ మూడో వర్ధంతి



భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ఃస్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ మూడో వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలో వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో పిట్టల బాలరాజ్ ,జిల్లా ఫ్యాన్స్ అధ్యక్షులు నాగే ల్లి శ్రీనివాస్ రెడ్డి దండు నరేష్. ఎండి షఫీ కృష్ణ బాలరాజ్ రమేష్ ప్రేమ్ జానీ తుమ్మల గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



**బీబీనగర్,మేజర్,న్యూస్:**మండల కేంద్రంలోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జడ్పీ సీఈవో శోభారాణి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సందర్శించారు. కొనుగోలు సేకరణ సక్రమంగా జరుగుతున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తేమశాతం వచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి,మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.రైతులు కొనుగోలు సెంటర్లలోనే ధాన్యం విక్రయించుకోని మద్దతు ధర పొందాలని అన్నారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:**పట్టణ పరిధి తాళ్లసింగారంకి చెందిన 2వ వార్డులో మట్టపల్లియాదయ్య ఇటీవల మరణించారు.శనివారంమృతుని కుటుంబ సభ్యులకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నర్సింహా గౌడ్ ఆర్థిక సహాయంగా క్వింటల్ బియ్యం శనివారం అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ, ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం, సీనియర్ నాయకులు దోనకొండ బాలయ్య, బొంగు లక్ష్మయ్య, దోనకొండ శ్రీను, మట్టపల్లి యాదగిరి, నాగిళ్ల భూపాల్, మహేష్ పాల్గొన్నారు.

## అంగన్వాడీలో ఆయా లేక అవస్థలు




**నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః** పెంచికల్ దిన్న అంగన్వాడి ఒకటవ కేంద్రానికి ఆయా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. గతంలో ఆయాగా పని చేసిన వ్యక్తి రిటైర్ కావడంతో ఖాళీ ఏర్పడింది.5ఏళ్ల లోపు పిల్లలు వచ్చే ఈ కేంద్రానికి ఆయాతోనే ముఖ్యమైన అవసరం ఉండడంతో అక్కడి ఉపాధ్యాయురాలు ఇబ్బంది పడుతున్న పరిస్థితి. ఉన్నతాధికారులు చొరవ చూపి ఆయా పోస్టును భర్తీ చేయాలనిమాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ అధికారులను కోరారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః**శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక మాసం శనివారం ఏకాదశిరోజు స్థానిక నేరేడుచర్ల లో హుజూర్ నగర్ నియోజకవర్గ జనసే పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొణతం కృష్ణారెడ్డి గురు స్వామి చిట్యాల శ్రీనివాస్ కొమ్మరాజు శ్రీను, చల్లా ప్రభాకర్ రెడ్డి,చిత్రం విశ్వనాథం, కొణతం నాగిరెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి,దాసరి వాసు, అంజి, రవి, ప్రసాద్,అర్జున్ అయ్యప్ప స్వాములు వెంకటరమణారెడ్డి, మన్నెం దుర్గారావు, మంగలిగిరి కిషోర్, తిరుపతిరావు, మచ్చ శ్రీనివాస్, గుంజ సురేష్, మహేష్, మంగళగిరి సాయి, రాకేష్, గోపి, రవి, భరత్, సుఖేందర్, రాము గౌడ్, సభ్యులు ఉప్పల లక్ష్మారెడ్డి, దేవులపల్లి శంకరాచారి, శ్రీనివాసరావు, రాంబాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణంను సద్వినియోగం చేసుకోవాలి



**కనగల్, మేజర్ న్యూస్ః** మండలంలోని ఇస్లాం నగర్ గ్రామానికి నూతనంగా మంజూరైన రేషన్ దుకాణాన్ని శనివారం తాసిల్దార్ పద్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఇక్కడి లబ్ధిదారులు చర్లగౌరారం వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే వారన్నారు. రేషన్ దుకాణం ఏర్పాటుతో దూర భారం తగ్గిందన్నారు. గ్రామంలో 160 కుటుంబాలకు రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు గ్రామంలో ఏర్పాటు చేసిన రేషన్ దుకాణంలో ప్రభుత్వం అందిస్తున్న సరుకులను పొందవచ్చు అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడ్డం అనుప రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, చెట్ల వెంకటేశం గౌడ్,ఆర్టిఏ ఏజెంట్ కోసుకుంట్ల,రాజారెడ్డి, గోలి జగాల్ రెడ్డి, బిక్షం యాదవ్, మాజీ సర్పంచ్ చిలక రాజు సునీత వెంకన్న, బోగరి రాంబాబు, షేక్ సలీం,ఆర్ ఐ యాదగిరి, కోమార్ రాజు శ్రవణ్ కుమారూ, కార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు.113 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, 216 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆర్థికసహాయం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**పట్టణ కేంద్రం పరిధి 5వ వార్డు తంగడపల్లికి చెందిన పులకరం జగదాంబ నిరుపేద కుటుంబంకి ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యింది.శనివారం ఇంటి నిర్మాణం కోసం సామాజిక సహాయం అవసరం పడింది. ఈ నేపథ్యంలో హనుమాన్ ఫౌండేషన్ చైర్మన్ కొండూరి ధర్మేందర్ గౌడ్ ఆ కుటుంబంకి రూ. 10వేలు నగదును ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో డాకొజీ రవి కుమార్, బైరు సాయిరాం, డాకొజీ శ్రీకాంత్, ఎండి ఇమ్రాన్,చీకురి ఉదయ్, గంగాపురం ప్రవీణ్,బొల్లమోని అరవింద్, దోసపాటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల చరిత్రను కాలం చెరపలేదు



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అని అలాంటి కమ్యూనిస్టుల చరిత్రను కాలం చెరపలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 15 నుండి 21 వరకు రాష్ట్రంలో మూడు ప్రచార జాతాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గద్వాల నుండి ప్రారంభమయ్యే ప్రచార జాతాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,ఎం బాల నరసింహలు పాల్గొంటారని, నవంబర్ 20న హుజూర్ నగర్ చేరుకుంటుందని తెలిపారు.కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య, దొంతగాని సత్యనారాయణ,యల్లావుల రమేష్,చేన్న గాని సైదులు,జడ వెంకన్న, ఇందిరాల వెంకటేశ్వర్లు,జక్కుల రమేష్,జక్కుల రమణ పాల్గొన్నారు.

# ముంపుకు గురవుతున్న ఎస్సీ కాలనీ సమస్యను పరిష్కరించాలి

**మోత్కూర్,మేజర్ న్యూస్:**మండలంలోని పాలడుగు గ్రామంలో ముంపునకు గురవుతున్న ఎస్సీ కాలనీని స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సందర్శించి వారి సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక కుటుంబ సర్వే సందర్భంగా పాలడుగు గ్రామంలో ఎస్సీ కాలనీని సందర్శించారు.అనంతరం ఆయనమాట్లాడుతూ పాలడుగు గ్రామంలోని పెద్ద చెరువు నిండి అలుగు పోస్తే ఎస్సీ కాలనిలోకి నీరు వస్తుందని, ఇండ్లలో జాలు నిమ్ము ఉండటంతో క్రిమికీటకాలు ఇండ్లలోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు. దాంతో ప్రజలు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం కూడ ఉందని, వెంటనే స్థానిక ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ ఎస్సీ కాలనీని సందర్శించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్, వెటర్నరీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కొంపల్లి ముత్తమ్మ, ఆత్మకూర్ మండల కార్యదర్శి వేముల బిక్షం, బోడ హన్మంతు, గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, కొంపల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, నాయకులు కొంపల్లి నర్సయ్య, కొంపల్లి బిక్షమయ్య, కొంపల్లి పాల్గొన్నారు.



# ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



**ఆలేరు, మేజర్ న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి.వీరారెడ్డి శనివారం ఆలేరు తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు.ప్రత్యేకంగా ఓటర్ మ్యాపింగ్ పనుల పురోగతిని వివరంగా సమీక్షించారు.సమీక్ష సందర్భంగా ఓటర్ జాబితాలు, మ్యాపింగ్ అప్‌డేట్స్,గ్రౌండ్ లెవెల్ వెరిఫికేషన్ నివేదికలను పరిశీలించిన అదనపు కలెక్టర్,సంబంధితబి.ఓలు,బి.ఎల్.ఓ సూపర్వైజర్లకుపనులను అత్యంత త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల సంబంధిత పనుల్లో ఏ విధమైన నిర్లక్ష్యం ఉండకూడదని,ప్రజల వివరాలను ఖచ్చితత్వతో నమోదు చేయాలని ఆయన సూచించారు.అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నేపథ్యంలో కార్యాలయ సిబ్బంది తమ తమ రికార్డులు,డేటా అప్‌డేట్లను సమగ్రంగా సమర్పించారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అధికారులు కట్టుబడి ఉన్నట్లు తెలియజేశారు.

# ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కృషి



**తుంగతుర్తి మేజర్ న్యూస్:**ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందించే విధంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఏంఎల్ ఏ మందుల సామే ల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో లబ్దిదారుల ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన పనులకు ముగ్గు పోసి ప్రారంభించి మాట్లాడినారు. దశాబ్ద కాలములో గత ప్రభుత్వం ఒక ఇల్లు కూడా మంజూరు చేయలేక పోయిందని, ఎంతోమంది ఆశతో ఇండ్ల కోసం ఎదురు చూసి విసిగిపోయినారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అర్హులందరికీ ఇల్లు వచ్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. కార్యక్రమములో డిసిసి బి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు దొంగలు గోవర్దన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎంపీడీవో శేష్ కుమార్, అనిల్ కుమార్, అజయ్, దాయం ఝాన్సీ, రాంబాబు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని జామ చెట్ల బావి నుండి కొండాపురం వరకు చేపట్టే బిటి రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమానికి నేడు ఎమ్మెల్యే మందుల సామేల్ రానున్న సందర్భంగా శనివారం మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్ర గౌడ్, మాజీ వార్డ్ కౌన్సిలర్ దబ్బెట్టి విజయ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాములు అకాల మరణం సీపీఎం పార్టీకి తీరని లోటు



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:**ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పెన్ పహాడ్ మండలం చిదేళ్ళ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కొండమీది రాములు మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ అన్నారు. శనివారం పెన్ పహాడ్ మండలం చిదేళ్ళ గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రజా సమస్యలపై పోరాటం చేయడంలో రాములు అగ్రభాగంలో ఉండేవాడని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నడిపిన కొండమీది రాములు అకాల మరణం చెందడం దురదృష్టకరమని అన్నారు వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి జిల్లా నాయకులు చినపంగి నరసయ్య సిపిఎం, మద్ది అంజిబాబు, వీరబోయిన రవి ,మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ గుగ్రం గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం గౌరవ అధ్యక్షునికి ఘన సన్మానం



**హాలియా మేజర్ న్యూస్:**నూతనంగా నల్లగొండ జిల్లా యాదవ సంఘం గౌరవ అధ్యక్షులుగా నియమితులైన రావుల చిన్న బిక్షం యాదవ్ ని హాలియా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో హాలియా పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, రావుల రాంబాబు యాదవ్, పిల్లి ఆంజనేయులు యాదవ్, చిలకల కాశీ యాదవ్, బూడిద గోవింద్ యాదవ్, పంగా లక్ష్మణ్ యాదవ్, కుంటి గొర్ల శ్రీనివాస్ యాదవ్, పిల్లి వెంకట యాదవ్, గంధం రామయ్య యాదవ్, తొడందల రాజశేఖర్ యాదవ్,సంగ్ర కొండలు యాదవ్, కట్టబోయిన మల్లేష్ యాదవ్, రావుల వెంకటేశ్వర్లు, ఎల్లాల బాలకృష్ణ యాదవ్, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**తుంగతుర్తి మేజర్ న్యూస్:**మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో బండ రామారామ్ గ్రామానికి చెందిన పోడేటి యాదగిరి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులగు విజయ కుమారు, మానస లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపినారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సుంకరి జనార్దన్, ఆకారపు ఎల్లయ్య, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన మార్కెట్ చైర్మన్



**నూతనకల్..మేజర్ న్యూస్:**మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పునూతల నరేందర్ వివాహ మహోత్సవానికి శనివారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న,మండల యూత్ కాం గ్రెస్ అధ్యక్షులు పనుల అశోక్ యాదవ్,మిర్యాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మన్నెం దశరథ,నాయకులు అనంతుల శ్రీను,కనకటి పల్ల వెంకన్న, కనకటి నగేష్,గుణగంటి వెంకన్న, రామచంద్ర రావు,ఇరుగు కిరణ్ కుమార్ ,వెంకట మల్లు, బోయినిమహేష్, మండల కోఆర్డినేటర్ బొల్లాసైదులు యాదవ్, యామగాని వెంకన్న, వేల్పుల లింగయ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చోటా, వేళంగిణి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు


**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**పట్టణ కేంద్రంలోని చోటా, వేళంగిణి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాలల్లో విద్యార్థులు పలు వేషధారణల్లో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ క్రాంతి మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్ ఫోన్ మాయలో పడి ఆటపాటలకు దూరమవుతున్నరని అన్నారు. ప్రకృతితో స్నేహం చేయాలి మన బాల్యాన్ని అందమైన జ్ఞాపకంగా మార్చుకోవాలని సూచించారు.

# వృధాగా పోతున్నా మిషన్ భగీరథ నీరు పట్టించుకోని సంబంధిత అధికారులు



**సంస్థాన్ నారాయణపూర్. మేజర్ న్యూస్:** మండలంలోని ఫలక్ నామ కాలనీలో కొన్ని నెలలుగా మిషన్ భగీరథ నీరు పైప్ లైన్ లీకేజై నీరు వృధాగా పోతున్న సంబంధించిన అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. లికేజీలనుసమస్య పూర్తిచేయాలనీ సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. లీకేజి వల్ల నీరు రోడ్డు పై రావడంతో గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడి గాయాల పాలవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పైప్ లైన్ లీకేజి పనులు త్వరగా పూర్తిచేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# నూతన కార్యాలయాల నిర్మాణానికి భూమి పూజ



**అడ్డగూడూరు,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల ప్రజల సౌలభ్యం కొరకు 10 కోట్ల నూతన ఎంపీడీవో ఎంఆర్ఓ పోలీస్ స్టేషన్ కార్యాలయాలకు శనివారం స్థానికఎమ్మెల్యే మందుల స్వామేలు యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసిభూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. పరిపాలన సౌలభ్యంకొరకు రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కృషితో నూతనభవనాలకు శంకుస్థాపన చేశామన్నారు. తనను ఎమ్మెల్యేగా ఎన్నుకోకపోతే బిక్కేరు వాగును లూటీ చేసి ఎడారిగా మార్చేవారన్నారు. రెండేళ్లలో తాను అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. త్వరలో బునాదిగాని కాలువ, ఐటిఐ కళాశాల నిర్మించనున్నట్లు చెప్పారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి వందలాది మంది యువతకు ఉపాధి కల్పన లక్ష్యం అన్నారు. ఎన్నికలోనైనా కాంగ్రెస్. పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా స్వపరపరిపాలన దినోత్సవం



**హాలియా, మేజర్ న్యూస్:** అనుముల మండలం హాలియా పట్టణం శ్రీ శ్లోక స్కూల్ నందు ఘనంగా స్వ పరిపాలనపాలన దినోత్సవంజరుపుకున్నారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో అధికారులుగా వ్యవహరించారు ఎమ్మెల్యేగా శాన్విక కలెక్టర్గా పి.శ్రీజ , జాయింట్ కలెక్టర్గా.పి లాస్య ,డిఈవో గా ఆర్. అశ్విత,ఎంఈవోగా ఆర్. అక్షిత్ లు వారి యొక్క పాత్రలను పోషించారు. స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులుగా. వి. గ్రేసీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ శ్లోక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ కుకుడాల ఆంజనేయులు మరియు పాఠశాల డైరెక్టర్లు గుజ్జరి నవీన్ కుమార్ కుకడాల నరేష్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది. విద్యార్థులు ఈ ఒక్కరోజు వారు చేసినటువంటి పాలనను వారు నిజజీవితంలో ఇట్లాంటి గొప్ప స్థాయిలో ఉండాలని వారి యొక్క అనుభూతిని ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో తమకలను నిజం చేసుకోవాలని కోరిక ఈ కార్యక్రమంలో శ్రీ శ్లోకా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ కూకుడల ఆంజనేయులు ప్రత్యేకంగా తెలియచేసి వారు గొప్ప స్థాయిలో ఉండాలని దేశ భవిష్యత్తులో వారి యొక్క పాత్రను పోషించాలని విద్యార్థులను అభినందించారు.

## బీహార్ లో గెలుపుతో బీజేపీ సంబరాలు

చౌటుప్పల్, మేజర్ న్యూస్:



బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడానికి హర్షిస్తూ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో బాణాసంచ పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. బీజేపీ పుర కమిటీ అధ్యక్షురాలి కడారి కల్పన యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దుడల భిక్షం, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ గౌని శంకరయ్య, మండల అధ్యక్షుడు కైరం కొండ అశోక్, మాజీ పట్టణ మండల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకుని మల్లేశం యాదవ్, కడారి ఐలయ్య యాదవ్, పోలోజు శ్రీధర్ బాబు, ఉబ్బు బుచ్చయ్య, ఉడుగు యాదయ్య, కట్ట కృష్ణ,వనం ధనంజయ, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, గోశిక మురళి, దేవరకొండ కనకాచారి, తోకల సాయికుమార్, అల్మాసిపేట గౌతమ్, వరగంటి భాను, బోయ సదానందం, బాతరాజు గణేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:** భూధాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారము స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ,అధికారులుగా ,ప్రజాప్రతినిధులుగా వివిధ పాత్రలను పోషించారు. ఉత్తమ ఉపాధ్యాయులకి, ఉత్తమ అధికారులుగా ,ఉత్తమ ప్రజా ప్రతినిధులుగా అమర్ధవంతంగా వ్యవహరించిన విద్యార్థులకు జ్ఞాపికలను మరియు విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పురపాలక కేంద్రంలోని మహనీయుల విగ్రహాలకు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారిని పాఠశాల కరస్పాండెంట్ వంగూరు పాండు ,డైరెక్టర్ వంగూరి స్వాతి, ప్రిన్సిపల్ విశ్వనాథం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల గురించి విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం



**మేజర్ న్యూస్, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, ఇంద్రపాలనగరం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలకు చెందిన విధ్యార్థులకు శనివారం రోజు పాఠశాలల హెచ్.ఈ.ఓ జి.గోపాల్ పొగాకు ఉత్పత్తులు, సిగరెట్లు, బీడీలు, గుట్కా, జర్దా, పాన్ మసాలా, తంబాకు వంటివి వాడకూడదని, చెడు వ్యసనాలు బారిన పడకూడదని, పొగాకు వాడకం వల్ల కలిగే రోగాలు, క్యాన్సర్ ముఖ్యంగా నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గొంతు క్యాన్సర్, శ్వాస సంబంధిత వ్యాధులు, గుండె సంబంధమైనవి సంభవిస్తాయని చెప్పడం జరిగింది. యువత చెడు అలవాట్లకు అలవాటు కావొద్దని, మాదకద్రవ్యాలకు అలవాటు కావద్దని తెలియచేసినారు. అయిడిన్ లోపం వలన థైరాయిడ్, గొయిటర్, బుద్ధిమాంద్యం, ఎదుగుదల లోపిస్తాయని, అందరూ అయోడైజుడ్ ఉప్పు, ఉదయించే సూర్యుని గుర్తు ఉన్న ఉప్పును వాడాలని తెలియజేసినారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసి, పొగాకు రహిత విద్యా సంస్థ సర్టిఫికెట్ ను హెడ్మాస్టరు కు అందజేసి, ప్రతిజ్ఞ, ర్యాలీ, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శేఖర్, ఏ.ఎన్. ఎం.ఎస్ అరుంధతి, సునీత, బాలమణి, ఆశ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విశాల భారతిలో ఘనంగా వైజ్ఞానిక ప్రదర్శన



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలోని శ్రీ గాయత్రి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశాల భారతి పాఠశాలలో ఎడ్యుఎక్స్పో వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు తయారుచేసినవైజ్ఞానిక పరికరాలను ప్రదర్శించడంతోపాటు, ఎలా తయారు చేశారు విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి ఆర్ డి ఓ శాస్త్రవేత్త విశ్వాస్ చంద్ర, లీడ్ అకాడమిక్ అడ్వైజర్ ఆడెపు నిఖిల్ పా ల్గొని మాట్లాడారు. చంద్రాయన్ మూడు ప్రయోగంలో తాను భాగస్వామిగా ఉన్నానని రోవర్ ప్రజ్ఞాన్ విధులను గురించి విద్యార్థులకు వివరించారు. వైజ్ఞానిక ప్రదర్శన తిలకిస్తూ విలువైన సలహాలు ఇస్తూ దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులుకోడెల ఆంజనేయులు, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:** మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి పాఠశాలల్లో విద్యార్థులకు రుచికరమైన నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని పెన్ పహాడ్ మండల అభివృద్ధి అధికారి జానయ్య అన్నారు శనివారం మండలంలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసినారు, ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వారికి వర్షాకాలంలో మధ్యాహ్న భోజనం తయారు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, శుభ్రతను పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏజెన్సీ వారికి పలు సూచనలు చేసినారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గీతా రాణి, ప్రధానోపాధ్యాయులు రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు స్వయంగా అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు పట్టణంలోని గ్రీన్ గ్రోవ్ విద్యాసంస్థల చైర్మన్ బండి వీణ-అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పాఠశాలలో బాలల దినోత్సవ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహణ చేసి విజేతలకు బహుమతులు పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి చేతులమీదగా ప్రధానోత్సవం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం





## వర్షాల కారణంగా పెండ్లిపాకల రిజర్వాయర్ కింద దెబ్బతిన్న కాల్వలు, కట్టలు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మేజర్ న్యూస్, నల్గొండ జిల్లా బ్యూరో:** గత నెల కురిసిన భారీ వర్షాల కారణంగా పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (చెరువు) కింద దెబ్బతిన్న పనులన్నింటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె ఇంజనీరింగ్, రెవిన్యూ అధికారులతో కలిసి కొండమల్లేపల్లి మండలం, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పాత చెరువు) ను పరిశీలించారు. ఒకటవ వీయర్ నుండి 5 వ వీయర్ వరకు కాలినడకన పర్యటిస్తూ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద వర్షాలకు తెగిపోయిన కాలువలు , దెబ్బ తిన్న ,రహదారి,బాట, కట్ట పరిస్థితిని పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండి పేర్వాల రిజర్వాయర్ నిండి పొంగి ప్రవహించి ప్రమాద స్థాయికి చేరుకోగా దానికి అనుకొని ఉన్న రెండు తాండాలు హీర్యా తండా, సింగ్యా తండా ప్రజలను ముందు జాగ్రత్తగా ఖాళీ చేయించిన విషయం తెలిసిందే. పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద దెబ్బ తిన్న పనుల పునరుద్ధరణకు జిల్లా యంత్రాంగం ఎఫ్ డి ఆర్ కింద ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అయితే భారీ వర్షానికి తెగిపోయిన, దెబ్బ తిన్న కాలువలు, కట్టతో పాటు,కట్టమీద నుండి హీర్యా తండా, సింగ్యా తండా,అలాగే మరో రెండు తాండాలైన గుడి తండా, కారోబార్ తాండలు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ స్థిరీకరణ,సామర్థ్యం , ఎత్తు పెంచితే మునకకు గురయ్యే విస్తీర్ణం, గ్రామాలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పెండ్లిపాకల రిజర్వాయర్ కింద దెబ్బతిన్న కాలువలు, కట్ట,రహదారి పనులన్నింటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.అలాగే పెండ్లిపాకాల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు.కాగా ప్రస్తుత పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(పాత) నీటి నిలువ సామర్థ్యం 251.5 ఎఫ్ఆర్ఎల్ ఉండగా, హీర్య తండా, గుడి తండా, పత్యా తండాలు పూర్తి రిజర్వాయర్ సామర్థ్యానికి బయట ఉన్నప్పటికీ ప్రస్తుత కట్ట సామర్థ్యాన్ని పెంచి నీటి నిలువ సామర్థ్యం పెంచితే ఇవన్నీ మునకకు గురయ్యే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం పెండ్లిపాకల రిజర్వాయర్( చెరువు) సామర్థ్యం 0.54 టీఎంసీల మేర ఉండగా, దీనిని 2.2 టీఎంసీలకు పెంచినట్లయితే ఈ నాలుగు తండాలు మునకకు గురయ్యే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎత్తు పెంచి నీటి నిలువ సామర్థ్యం పెంచేందుకుగాను, 1204 కోట్ల రూపాయలకు పరిపాలన అనుమతులు మంజూరు చేసిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా 2771 ఎకరాలు భూసేకరణ అవసరం కాగా, ఇప్పటివరకు 1917 ఎకరాలు పూర్తి చేయడం జరి గింది. 854 ఎకరాలకు అవార్డు పాస్ అయినప్పటికీ చెల్లింపులు చేయవలసి ఉంది.ఈ రిజర్వాయర్ పూర్తయితే గ్రావిటీ ద్వారా నల్గొండ జిల్లాలోని ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అవకాశం కలుగుతుంది. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ , దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఈ భద్రు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూ, నాయక్ ,డి ఈ రాములు, ఏఈఈ భాస్కర్ రావు, శ్రవణ్, సతీష్, తదితరులు ఉన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు





**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకల్లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు భువనగిరి నుండి భువనగిరి పోర్ట్ వరకు పాదయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా యాదాద్రి-భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు గ్రంధాలయ చైర్మన్ ఎండి. అవాయిస్ ఉర్ రెహమాన్ చిస్టి తాహసిల్దార్ అంజి రెడ్డి భువనగిరి జిల్లా యువజన,క్రీడల అధికారి కే.ధనంజనే యులు ఎన్ వైకె కొ అడినేటర్ రాజేశ్ పిడి వ్యాయామ ఉపాధ్యాయులు వివిద జిల్లా అధికారులు, విధ్యార్థిని విద్యార్థులు యువత, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. "సర్దార్ 150 యూనిట్ మార్చ్ ను జిల్లా అడిషనల్ కలెక్టర్ జిల్లా యువజన క్రీడల అధికారి, ప్రారంభించి అనంతరంసర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించి వల్లభాయ్ పటేల్ సేవలను కొనియాడారు ఈ పాదయాత్ర భాగంగా దారి పొడుగున చిత్ర ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యకారులు, క్రీడాకారులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిదులు, ప్రజలు, భాగస్వామ్యులై అత్యంత శోభాయవంతగా నిర్వహించినారు.

## ఉత్సాహంగా స్వపరిపాలన దినోత్సవం



**చిలుకూరు, మేజర్ న్యూస్:**స్థానిక చిలుకూరు మండల కేంద్రంలో సాయి గ్రామర్ స్కూల్ లో బాలల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు ప్రిన్సిపాల్ ఆంజనేయులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో స్వాపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థి విద్యార్థినులు ఉపాధ్యాయులుగా ఉపాధ్యాయినీలుగా మారి తమతోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. కలెక్టర్ గా దీపక్ ,డిఈఓగా రెహమాన, ఎమ్మెల్యే గా యశ్విత, ప్రధానోపాధ్యాయురాలుగా అమూల్య వేషధారణలో ఆకట్టుకున్నారు. స్వపరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను బాధ్యతను పెంపొందించేందుకు దోహదపడుతుందని ప్రిన్సిపల్ ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అనంత కృష్ణమాచార్యులు ఉపాధ్యాయులు దీప్తి నిర్మల ఉమా లావణ్య అరుణ మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పి పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**మోటకొండూర్, మేజర్ న్యూస్:** మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు శనివారం ఆకస్మికంగా సందర్శించారు.పాఠశాల పరిసరాలను పరిశీలించిన తర్వాత విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. భోజనంలో తగినంత పప్పు, కూరగాయలు లేని విషయం గుర్తించిన కలెక్టర్, వెంటనే సంబంధిత అధికారులకు ఆహార నాణ్యతలో రాజీపడవద్దని ఆదేశించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులతో కొంతసేపు మాట్లాడిన కలెక్టర్, వారితో వాలీబాల్ ఆడి విద్యలోను, క్రీడల్లోను రాణించాలి అని వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఏడవ తరగతి విద్యార్థి ఇందిరమ్మ ఇల్లు ఇంకా రాలేదని తెలిపిన విద్యార్థి విన్నపం పై స్పందించిన కలెక్టర్,సంబంధిత శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, విద్యార్థి కుటుంబం రెండో జాబితాలో ఉన్నట్టు సమాచారం అందించారు.

## ప్రజానాట్యమండలి డివిజన్ మహాసభలను విజయవంతం చేయాలి



**చిలుకూరు, మేజర్ న్యూస్:** ప్రజానాట్యమండలి కోదాడ డివిజన్ మహాసభలను విజయవంతం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బి రాంబాబు పిలుపునిచ్చారు శనివారం మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజానాట్యమండలి 1943లో స్థాపించబడి నేటికీ 82 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1992 లో జరిగిన సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమంలో ప్రజానాట్యమండలి పురుడు పోసుకుందన్నారు. అంజన్న సారథ్యంలో సుమారుగా 500 మంది కళాకారులు చదువురాని నిరక్షరాస్యులను అక్షరాలుగా తీర్చిదిద్దిన ఘనత ప్రజానాట్యమండలి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు జంగాపల్లి సాయికుమార్ చిలుకూరు మండల కళాకారులు గాయకులు శరత్ కోటయ్య లక్ష్మీనారాయణ రామకృష్ణ సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం 2వరోజు జిల్లాకేంద్ర గ్రంథాలయంలో టిఎస్జీవో రాష్ట్ర నాయకులు మందడి ఉపేందర్ రెడ్డి స్థానిక తహసీల్దార్ అంజి రెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ మాయ దశరథ పాల్గొని పుస్తక ప్రదర్శన ప్రారంభించారు. . అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ సంఘం జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిఎం సుధీర్ పాల్గొన్నారు ఈ సమావేశంలో హైదరాబాద్‌కు చెందిన పింగళి వెంకటకృష్ణ రావు రచించిన సుమారు 100 పుస్తకములు అతని కుమారుడు పింగళి పవన్ కుమార్ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి బహుకరించారు. ఈకార్యక్రమంలో గ్రంథపాలకులు టీ. మధుసూదన్ రెడ్డి ,జి రాజ్యలక్ష్మి, సిహెచ్ రుకోదర్, కే జంపయ్య గ్రంథాలయ ఉద్యోగులు మాటూరి బాలేశ్వర్ తాడూరి కిష్టయ్య అక్కినేనిపల్లి నరసింహారావు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో జర్నలిస్టులు

**గుండాల, మేజర్ న్యూస్:** జనగాంపట్టణంలోని నందన ఫంక్షన్ హాల్ లో జరిగిన గుండాలకానిస్టేబుల్ వడ్లకొండ ప్రశాంత్ కుమార్ వివాహ మహోత్సవానికి గుండాల జర్నలిస్టులు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సిరిపురం దశరథ మన తెలంగాణ విలేకరి ఆవుల సురేందర్ ఆ సూర్య విలేకరి చంద్రయ్య తర్వాత జంత న్యూస్ రిపోర్టర్ సూరారం నరేష్ నేడు రిపోర్టర్ సోమనారాయణలు ప్రజా జ్యోతి రిపోర్టర్ సూదగానిహరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

